క్లుప్తంగా

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



జనగామ రూరల్: తెలంగాణ సాంస్కృతిక రథ సారధి కళాకారులకు పీఆర్సీ ప్రకటించడంపై మంగళవారం కలెక్టరేట్‌లో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టగల్ల సంజీవ ఆధ్వర్యంలో కళాకారులు ముఖ్యమంత్రి కేసీఆర్, చైర్మన్ రసమయి బాలకిషన్ చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కళాకారులు గణేష్, రత్నం, సోమయ్య, కనకరాజు, శంకర్, చిరంజీవి, స్వప్న, చామంతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్మారక కాయిన్ రావడం అదృష్టం



జనగామ: కేంద్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ స్మారక వంద రూపాయల నాణెం తనకు రావడం చాలా అదృష్టంగా భావిస్తున్నానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రామిని హరీష్ అన్నారు. హైదరాబాద్ సెక్రటేరియట్ ఏరియాలోని సైఫాబాద్ మింట్ కాంపౌండ్ ఏరియాలోని తయారీ కేంద్రం వద్ద ఎన్టీఆర్ రూ.100 నాణెం అందించారన్నారు. ఈ అరుదైన నాణాన్ని భద్రపరుచుకుంటానన్నారు.

అన్నదానం



జనగామ: జిల్లా కేంద్రంలోని వర్ధన్ అనాథాశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన నక్కల స్వరూప, రాజు దంపతుల కుమారుడు విష్ణుయాదవ్ పుట్టిన రోజు పురస్కరించుకుని మంగళవారం అనాథ పిల్లలకు అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు. నక్కల తిరుపతి యాదవ్, జోగు భాస్కర్, రంజిత్, జోగు ఉదయ్, నరేంద్ర, పవన్, శివ, రోహిత్, సాయిమను, నాని, ఆలకుంట్ల ప్రశాంత్, దిలీప్ పాల్గొన్నారు.

జీపీ రికార్డుల తనిఖీ



బచ్చన్నపేట: పంచాయతీ కార్యదర్శులు జీపీ రికార్డుల్లో జమ ఖర్చులను తప్పకుండా రాయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పల్లె ప్రగతి పనులను పరిశీలించి జీపీ రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి పైపులైన్ల లీకేజీ లేకుండా చూడాలని అన్నారు. ఇళ్లలోని చెత్తను ఆరుబయట పడవేయకుండా జీపీ ట్రాక్టర్లలో వేసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

నివాళి



రఘునాథపల్లి: మండల కేంద్రానికి చెందిన మడిపోజు బ్రహ్మం (60) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా, మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. నాయకులు గాదె మహేందర్‌రెడ్డి, ఇబ్రహీంపాషా, కడారి చిన్ననాగేష్, కడారి రవి, మహేందర్ ఉన్నారు.

శ్రీహరిని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

జఫర్‌గఢ్: ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, సర్పంచ్‌లు ఉన్నారు.

అంబేడ్కర్ విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని పాంనూరులో మంగళవారం అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు రాష్ట్ర దళిత నాయకుడు కలకోల యాదగిరి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు కలకోల రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో యాదగిరి మాట్లాడుతూ అందరి వాడు అంబేడ్కర్ అని, అందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని కోరారు. ఆరు నెలల్లో విగ్రహ నిర్మాణ పనులను పూర్తిచేయిస్తానని అన్నారు. శివరాజు, దాసు, శివకుమార్, నరహరి పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



నర్మెట: ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆధ్యాపక బృందం



చిల్పూరు: జాతీయ క్రీడా దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



జనగామ రూరల్: క్రీడాకారిణిని సన్మానిస్తున్న ఫౌండేషన్ ప్రతినిధులు



నర్మెట: మోడల్ స్కూల్‌లో స్పోర్ట్స్ డే ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

నర్మెట: క్రీడలు శారీరక దారుఢ్యంతోపాటు మానసికోల్లాసాన్ని ఏకాగ్రతను అందిస్తాయని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.శరత్ కుమార్ అన్నారు. మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ఆయన మంగళవారం చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ జీవితం ప్రతీ విద్యార్థికి స్ఫూర్తిదాయకమని, ఆయన జీవిత విశేషాలను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈసందర్భంగా క్రీడలు నిర్వహించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వేముల సదానందం, పీడీ, పీఈటీలు సతీష్, భాస్కర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలి

లింగాలఘణపురం: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని పీవీఆర్ పాఠశాల కరస్పాండెంట్ పప్పు వెంకట్‌రెడ్డి కోరారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం, మాతృభాషా దినోత్సవాలను పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ ధ్యాన్‌చంద్, గిడుగు రామ్మూర్తి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాలలో అన్ని రకాల క్రీడలకు సమయం కేటాయించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా మాతృభాషపై విద్యార్థులు మక్కువ చూపాలని కోరారు. విద్యార్థులకు ఉపన్యాసాలు, పాటలు, కవితల పోటీలను నిర్వహించారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

చిన్నపెండ్యాల ఉన్నత పాఠశాలలో..

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నోడల్ ఆఫీసర్ రవీందర్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం పలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

సన్మానం

జనగామ రూరల్: తైక్వాండో జాతీయ క్రీడాకారిని రుద్రను మంగళవారం క్రీడా దినోత్సవం సందర్భంగా మేముసైతం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు కార్తీక్, కోచ్ మస్తార్ అబ్బాస్, నాగరాజు, అబ్బాస్, అజయ్, అనూష, నర్సింగ్ పాల్గొన్నారు.

క్రీడలతో నాయకత్వ లక్షణాలు

దేవరుప్పుల: క్రీడలతో మానసిక ఉల్లాసంతోపాటు నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు, సామాజికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని పెద్దమడూరులో జాతీయ క్రీడోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదర్శ యువ మండలి యువతకు షటిల్, బాల్‌బ్యాడ్మింటన్ కిట్లను అందజేశారు. శ్రీనివాస్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ వెంకటేష్ బీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి కేసీఆర్



చెక్కు అందజేస్తున్న కిరణ్‌కుమార్‌గౌడ్

బచ్చన్నపేట: సీఎం కేసీఆర్ నిరుపేదల పాలిట పెన్నిధి అని, అన్ని వర్గాల ప్రజలను ఆదరిస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన గడిపె కనుకవ్వ చికిత్సకు రూ.1.50వేల ఎల్‌ఓసీ అందజేశామన్నారు. అలాగే నాగిరెడ్డిపల్లికి చెందిన మెరుగు అభిలాష్‌కు ఆస్పత్రి ఖర్చులకు మంజూరు అయిన రూ.60 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందించినట్లు చెప్పారు. గ్రామ శాఖ అధ్యక్షుడు గొల్లపల్లి మల్లేశం, శ్రీశైలం, తిరుపతి, కనుకయ్య, పర్షరాములు, బాలనర్సు, గడిపె రాజు, ప్రమోద్, బాలనర్సింహులు పాల్గొన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్ అందజేత



చిల్పూరు: వంగాలపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మంగళవారం ఏలూరు పీఠాధిపతి పాలిమెర జయరావు రూ. 20 వేల విలువైన ఫర్నిచర్‌ను అందజేశారు. పాఠశాల ఆవరణలో హెచ్‌ఎం జాన్‌సుందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ అరూరి ప్రణితప్రదీప్ మాట్లాడుతూ ఏపీలోని ఏలూరు పీఠాధిపతి పాఠశాలకు కుర్చీలు, టేబుళ్లు, బీరువా, సీలింగ్ ఫ్యాన్లను హెచ్‌ఎం జాన్ సుందర్ సహకారంతో అందజేయడం అభినందనీయమన్నారు. చిట్యాల దయాకర్, అరూరి రవిచందర్, అంగన్‌వాడీ టీచర్ అర్కాల భాగ్యలక్ష్మి, ఎల్లయ్య, నాగేష్, సుధాకర్, రాకేష్, అరుణ, రాణి, మొండయ్య, నరసమ్మ, శేఖర్ పాల్గొన్నారు.

వీర వనిత ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పాలి



ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

పాలకుర్తి: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని వెంటనే నెలకొల్పాలని సీపీఎం కమిటీ సభ్యులు అన్నారు. ఈ మేరకు మంగళవారం వారు రాజీవ్ చౌరస్తాలో ధర్నా చేశారు. అనంతరం సీపీఎం జిల్లా, మండల నాయకులు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరాచారికి వినతి పత్రం అందజేశారు. నాయకులు చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య, మండల నాయకులు మాచర్ల సారయ్య, సోమ సత్యం, రాములమ్మ, మాసంపల్లి నాగయ్య, సంపత్ పాల్గొన్నారు.

వర్గీకరణ పోరాటంలో కలిసి రావాలి

తరిగొప్పుల: వర్గీకరణ పోరాటంలో మాదిగలు కలిసి రావాలని, త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించే విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం మాదిగ పిలుపునిచ్చారు. మండల ఇన్‌చార్జ్ చాలా ఏలియా అధ్యక్షతన మంగళవారం మండల కేంద్రంలో ఎమ్మెస్పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లా కన్వీనర్ పైసా రాజశేఖర్, గద్దల కిషోర్,చింతల ఆనందం, యాటెల్లి సుదర్శనం, దామెర మైఖేల్, దాసు, బాబు, వినోద్, దినాకర్, సుందర్‌రావు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న రాజారెడ్డి

జనగామ రూరల్: రాష్ట్రంలో లక్షలాదిగా పని చేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు సీహెచ్ రాజారెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని పెంటయ్యస్మారక భవనంలో జనగామ షాప్స్ అండ్ గ్రెయిన్ మార్కెట్ హమాలీ యూనియన్ 37వ మహాసభను మోటె శ్రీశైలం, భూమల్ల ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మోటె శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా చామకూర యాకూబ్, ఉపాధ్యక్షుడిగా భూముల ఐలయ్య, కోశాధికారిగా దాయ నగేష్, ఎన్నికయ్యారు. యాదగిరి, రాజు, సిద్దులు పాల్గొన్నారు.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

బచ్చన్నపేట: ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేసే సమయంలో హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించాలని ఎస్సై కంకల సతీష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనాలను నడిపేటప్పుడు ఫోన్‌లో మాట్లాడొద్దని, అవసరమైతే వాహనాలను పక్కకు ఆపి మాట్లాడాలన్నారు. వాహనాలపై త్రిపుల్ రైడింగ్, అతి వేగంతో వెళ్లకూడదన్నారు. హెడ్ కానిస్టేబుల్ బధే రాజు, కానిస్టేబుళ్లు అనిల్‌కుమార్, జమాల్, రాకేష్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సర్పంచ్ మహేష్‌నాయక్‌కు మదర్ థెరిస్సా అవార్డు



కొడకండ్ల: తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ వారు అందించిన మదర్‌థెరిస్సా మెమోరియల్-2023 అవార్డును మండలంలోని మైదంచెరువు తండా సర్పంచ్ ధరావత్ మహేష్‌నాయక్ అందుకొన్నాడు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో తెలంగాణ కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ చేతుల మీదుగా మహేష్‌నాయక్ అవార్డు స్వీకరించాడు.

స్టడీ మెటీరియల్ అందజేత

జఫర్‌గఢ్: కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాయనున్న 8వ తరగతి విద్యార్థులకు హోప్‌ఫర్ లైఫ్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు హిమాజారెడ్డి రూ.5 వేల విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను మంగళవారం అందజేశారు. సంస్థ ప్రతినిధి రాజిరెడ్డి, హెచ్‌ఎం ఎండి పర్వేజ్, ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ ఎల్లాచారి పాల్గొన్నారు.

నేత్రాల సేకరణ

స్టేషన్‌ఘన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన లయన్ జిల్లా -320 కార్యదర్శి చింతకుంట్ల వెంకటరమణారెడ్డి తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు ఇంద్రసేనారెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందాడు. వారి కుటుంబ సభ్యుల అంగీకారంతో జిల్లా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎల్వీప్రసాద్ ఇనిస్టిట్యూట్ వారు నేత్రాలను సేకరించారు. లయన్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు, మార్కెటింగ్ కోఆర్డినేటర్ కృష్ణజీవన్ బజాజ్, డాక్టర్లు ప్రమోద్ కుమార్, ఆర్టీ చారి, ఖాజా పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం

దేవరుప్పుల: ఇటీవల ఎన్నికల కోడ్ నేపథ్యంలో నల్లగొండ జిల్లా నుంచి బదిలీపై వచ్చిన తహసీల్దార్ హుస్సేన్‌ను బీఆర్ఎస్ మండల నాయకులు ఏల సోమసుందర్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు.

బస్టాండ్ స్థలంలో ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వొద్దు

జఫర్‌గఢ్: మండల కేంద్రంలో ఉన్న ఆర్టీసీ బస్టాండ్ స్థలంలో ప్రైవేట్ వ్యక్తుల ఇళ్ల నిర్మాణానికి అనుమతులు ఇవ్వొద్దని స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కోరారు. ఈ మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌కు మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. వరంగల్-1 డిపో విలేజ్ ఆఫీసర్ పట్టపూరి నాగేశ్వర్, ఎంపీటీసీ జ్యోతి రజిత యాకయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

దేవరుప్పుల: మండలంలోని కడవెండికి చెందిన సీనియర్ తాపీమేస్త్రీ తోడేటి అంజయ్య మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని సర్పంచ్ పోతిరెడ్డి బెట్లీనా అన్నారు. మంగళవారం మృతదేహంపై ఆమెతోపాటు తాపీమేస్త్రీ సంఘం మండల ప్రతినిధి ఎడ్ల సోమనారాయణ వేర్వేరుగా పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు.

‘ఎన్ఎస్‌యూఐతో వారికి సంబంధం లేదు’

కొడకండ్ల: ఎన్ఎస్‌యూఐలో కనీసం సభ్యత్వం లేని వారు కార్యవర్గాలు ఏర్పాటు చేసుకొని తిరగడం తగదని పాలకుర్తి నియోజకవర్గ ఎన్ఎస్‌యూఐ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు దేశగాని హరగోపాల్, ప్రశాంత్‌యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ జిల్లా అధ్యక్షుడు అభిగౌడ్ ఆమోదం మేరకు కార్యవర్గాన్ని ప్రకటించడం జరిగిందని, ప్రాథమిక సభ్యత్వం లేని కొందరు తాము ఎన్ఎస్‌యూఐ నాయకులమని తిరుగుతున్నారని, ఇలా సంఘాన్ని అప్రతిష్టపాలు చేస్తే సహించేది లేదని తెలిపారు.

జీఓ విడుదలపై హర్షం

కొడకండ్ల: రాష్ట్రంలోని ధూపదీప నైవేద్య అర్చకుల గౌరవ వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం జీఓ విడుదల చేయడంపై ధూపదీప నైవేద్య అర్చక కమిటీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పిండిపోలు నాగదక్షిణమూర్తి ఒక ప్రకటనలో హర్షం వెలిబుచ్చారు.

సోదరభావానికి ప్రతీక రాఖీ

కొడకండ్ల: సోదర భావానికి ప్రతీకగా రాఖీ వేడుకలు నిలుస్తాయని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మార్గం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడాడు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యార్థినులు రాఖీలు కట్టి సోదర భావాన్ని చాటుకొన్నారు. ఎన్ఎస్‌యూఐ నాయకులు రాజేష్‌యాదవ్, మహేష్ పాల్గొన్నారు.

జనగామలో చోరీ

జనగామ: పట్టణంలోని శ్రీ విల్లాస్ కాలనీకి చెందిన ఎం.మధు ఇంట్లో చోరీ ఘటన మంగళవారం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు టూర్‌కు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చేసరికి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో బీరువాను పగుల గొట్టి అందులో ఉన్న నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించారు తప్ప ఫిర్యాదు మాత్రం చేయలేదన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య



పండుగ రాజు (ఫైల్)

తరిగొప్పుల: కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఉరి వేసు కొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మంగళవారం మండలంలోని సోలిపురంలో చోటు చేసుకుంది. ఎస్సై దూదిమెట్ల నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పండుగ రాజు (24) గ్రామంలో వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో రాజు మద్యానికి బానిస కాగా తల్లి, రాజుకు గొడవ జరుగడంతో మనస్థాపానికి గురై ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య ఉంది.

తెలుగు భాషను కాపాడుకోవాలి



తెలుగుభాషా దినోత్సవంలో పాల్గొన్న అధ్యాపకులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జనగామ రూరల్: మాతృ భాష అయిన తెలుగును ప్రతీ ఒక్కరు కాపాడుకోలని ఏబీవీ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకురాలు శైలజ అన్నారు. మంగళవారం గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా కళాశాలలో తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎ.నర్సయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా అధ్యాపకులు శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, రాజేశ్‌కుమార్, ఏఓ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ మేరీస్ పాఠశాలలో..

తెలుగు భాషాదినోత్సవాన్ని పట్టణంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అలాగే క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. పాఠశాల డైరెక్టర్ తుమ్మ ఉదయ్ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రసాద్, శ్రీకాంత్, సరిత, లలిత, మమత, విన్యా, తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఆందోళన



పాలకుర్తి: ఆందోళన చేస్తున్న ఏబీవీపీ కార్యకర్తలు

పాలకుర్తి టౌన్: విద్యార్థుల పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ కార్యకర్తలు రాజీవ్ గాంధీ చౌరస్తాలో ఆందోళన చేపట్టారు. ఈ మేరకు మంగళవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాసేపు పోలీసులు, విద్యార్థులకు మధ్య తొపులాట జరిగింది. అనంతరం విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఏబీవీపీ నాయకులు రవ్వన్, వేల్పుల రాజు, దేవేందర్ మహాజన్, అరుణ్, కౌశిక్, శ్రీనివాస్. భరత్, శ్రావన్‌కుమార్, బస్వంత్, రాహుల్ పాల్గొన్నారు.

ఏబీవీపీ నాయకుల ముందస్తు అరెస్ట్

జనగామ రూరల్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంత్రుల క్యాంపు కార్యాలయాల ముట్టడికి పిలుపునివ్వడంతో మంగళవారం ఏబీవీపీ నాయకులను ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా చింతకింది సంతోష్, తోట హృతిక్ సాయి, ఉదయ్, నితీష్, మహేందర్, గణేష్, పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, అక్రమ అరెస్టులతో ఒరిగేది ఏమీ లేదని, చిత్తశుద్ధి ఉంటే విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలన్నారు.

స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి



స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తున్న సురేష్‌నాయక్

కొడకండ్ల: స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో టెట్ ప్రవేశ పరీక్ష రాసే వారికి ఝాన్సీరెడ్డి అందిస్తున్న ఉచిత స్టడీ మెటీరియల్‌ను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు, యువత సంక్షేమమే లక్ష్యంగా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి చేయూతనందిస్తున్నారని అన్నారు. సోమనర్సయ్య, రవీందర్, అంజయ్య, రమేష్, భిక్షపతి, ఖలీం, వంశీకృష్ణ, శివరాములు ఉన్నారు.

సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి



మాట్లాడుతున్న కళింగ రాజు

జనగామ రూరల్: సమాజంలో ప్రతీ ఒక్కరు విలువలతో కూడిన జీవనం గడపడానికి సేవా, మానవతా దృక్పథం కలిగి ఉండాలని ఎంపీపీ మేకల కళింగ రాజు అన్నారు. మంగళవారం మండలంలోని శామీర్‌పేటలోని ప్రాథమిక పాఠశాలకు జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాల (బాలికల) ఉపాధ్యాయురాలు హిమబిందు ఆర్థిక సాయంతో విద్యార్థులకు రూ.10 వేల విలువైన టీచింగ్, లర్నింగ్ పరికరాలు, క్రీడావస్తువులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సుధీర్‌రెడ్డి, టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, ఫాతిమా మేరి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

సభకు తరలిన నాయకులు



చిల్పూరు: జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రెడ్డి సంఘం సభకు మండలంలోని మల్కాపూర్ నుంచి సంఘం నాయకులు తరలివెళ్లారు. గ్రామంలో రెడ్డి సంఘం సీనియర్ నాయకుడు మాదిరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలేపల్లి రంజిత్‌రెడ్డి, పోరెడ్డి బుచ్చిరెడ్డి, ఎడవెల్లి మల్లారెడ్డి, కేశిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, పోలేపల్లి వెంకట్‌రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, నాగిడి సంపత్‌రెడ్డి తరలివెళ్లిన వారిలో ఉన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలి



మాట్లాడుతున్న విజేందర్

జనగామ రూరల్: మధ్యాహ్నభోజన కార్మికులకు పెంచిన వేతనం ఎరియర్స్‌తో సహా చెల్లించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి సుంచు విజేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సంఘ కార్యాలయంలో ఆదిలక్ష్మి అధ్యక్షతన మధ్యాహ్నభోజన కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజేందర్ మాట్లాడారు. లీల, ఆసియా బేగం, వసంత, శ్యామల, సంతోష, హసీనా పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ



జఫర్‌గఢ్: విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కరించాలని సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు కె.రాజు, సురేష్‌కుమార్, వేణు, సుధాకర్, భానుప్రకాశ్ పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని సూరారం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు మహాధర్నా వాల్‌పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలావృద్దీన్, శ్రీనివాస్, బాలోజీ, ఉమారాణితోపాటు తదితరులు పాల్గొన్నారు.